## సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రానికి రక్ష
### ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి



కూసుమంచిలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరిన గైగొళ్లపల్లి నాయకులు

ఖమ్మం రూరల్, నవంబర్ 5: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రానికి రక్షణ ఉంటుందని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలయపాలెం మండలం కుక్కలతండా గ్రామానికి చెందిన వార్డు మెంబర్ బాణోత్ కాంతమ్మ ఆధ్వర్యంలో 18 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన కాంతమ్మతో పాటు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్టం తెచ్చిన నాయకుడే సీఎం కావడం వలన అనతి కాలంలోనే రాష్టం అభివృద్ధిలో ముందు వరుసలో ఉందన్నారు. మరోమారు కేసీఆర్‌ను సీఎంగా చేసుకోవడం ద్వారా పాలేరు మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేయాలని కోరారు. గ్రామ శాఖ అధ్యక్షుడు గుగులోత్ చిన్నా, నాయకులు ఇస్లావత్ బాసు, బానోత్ సూర్యా, లచ్చిరాం తదితరులున్నారు.

### ఎమ్మెల్యే కందాళ సమక్షంలో పార్టీలో చేరికలు

కూసుమంచి, నవంబర్ 6: ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పట్ల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కూసుమంచి పార్టీ కార్యాయలంలో సోమవారం జరిగిన క్యాక్రమంలో ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన తరువాత చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికీ అందాయని, గ్రామాల్లో ప్రతి ఇంటికి ఏదో ఒక విధంగా కేసీఆర్ లబ్ధి చేకూర్చారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, నాయకులు ఆసీఫ్ పాషా, చాట్ల పరశురాం, సర్పంచ్ ముల్కూరి శ్యాంసుదర్‌రెడ్డి, అలీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కటిక చీకట్లే
### ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ ఉమ, విజయమ్మ



ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ బెల్లం ఉమ, కందాళ విజయమ్మ

ఖమ్మం రూరల్, నవంబర్ 5: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే.. కటిక చీకట్లేనని, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే కరెంట్ వెలుగులు విరజిమ్ముతాయని ఎంపీపీ బెల్లం ఉమ, ఎమ్మెల్యే కందాళ సతీమణి విజయమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పెద్దతండా పంచాయతీ సాయిప్రభాత్‌నగర్-1, 2, ఆర్ఎస్ నగర్, గిస్కానాయక్ నగర్, టీచర్స్ కాలనీ తదితర కాలనీల్లో ఎంపీపీ ఉమ, విజయమ్మ, దీప్తి, కందాళ యువసైన్యం బాధ్యులతో కలిసి ముమ్మర ప్రచారం చేశారు. గడిచిన ఐదేండ్లుగా ఆయా కాలనీలో జరిగిన అభివృద్ధిని కాలనీవాసులకు గుర్తు చేశారు. పంచాయతీలోని ప్రతి ఇంటికి ఏదో ఒక విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందాయన్నారు. అనంతరం ఆయా కాలనీ సెంటర్లలో వారు మాట్లాడారు. ఇక్కడ జరిగిన ప్రతి అభివృద్ధి, అందిన సంక్షేమ పథకం కేవలం కందాళతోనే సాధ్యం అయ్యిందన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు స్వయంగా విజయమ్మ ఇంటింటికి వచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన వంతుగా సాయం చేసిన సంగతి మరువలేనిదన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పనిచేసే మన ఇంటి పార్టీ బీఆర్ఎస్‌ను ఆదరించాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మరోసారి నీళ్ల, కరెంట కష్టాలు తప్పవన్నారు. ఇంటికి వచ్చి ఇబ్బందులు తెలుసుకునే కుటుంబానికి అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రలోభాలకు ఆశపడితే వారు ఓట్లు వేయించుకొని మరో ఐదేండ్లు గోస పెడుతారన్న సంగతిపై ప్రతి ఇంట్లో చర్చ చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి, నాయకులు బానోత్ మోహన్, గిస్కా కృష్ణ, రెడ్యానాయక్, వీరభద్రం, కందాళ యువ సైన్యం బాధ్యుడు మేకల ఉదయ్, గడ్డా వీరన్న పాల్గొన్నారు.

## సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం
### గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్



మాట్లాడుతున్న బాదావత్ లక్ష్మణ్ నాయక్

కూసుమంచి, నవంబర్ 6: ఆల్ ఇండియా గిరిజన విద్యార్థి విభాగం బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నదని, గిరిజనుల సంక్షేమంలో దేశంలోనే రాష్ట్రం ముందు వరుసలో ఉన్నదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాదావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. కూసుమంచిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 2,456 తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని అన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. వందల సంవత్సరాలుగా పోడు భూములు సేద్యం చేసుకొంటున్న వారికి హక్కు పత్రాలు ఇచ్చి గుర్తింపు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. రవీందర్‌నాయక్, కొర్రా శివానాయక్, మోహన్ నాయక్, శ్రీనునాయక్, సతీశ్, శ్రీను పాల్గొన్నారు.

### నవోదయలో ప్రవేశ గడువు పొడిగింపు

కూసుమంచి, నవంబర్ 6: పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 9,11 తరగతుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్‌కు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువును ఈ నెల 15 వరకు పొడిగించినట్లు ప్రిన్స్‌పాల్ కె. శ్రీనివాసులు తెలిపారు. ఈ నెల 7తో దరఖాస్తుకు గడువు ముగుస్తుందని ఇచ్చామని, దానిని పొడిగించామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**PLOT FOR SALE**



★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

**CHANGE OF NAME**

I, **DASARI KAVITHA** (Old Name) W/o. VANAM RANGADHAM, R/O. H.NO. 10-4-105, MAMILLAGUDEM, KHAMMAM CITY & DIST, TELANGANA. I HAVE CHANGED MY NAME AS **VANAM KAVITHA** HERE AFTER MY NAME KNOWN AS **VANAM KAVITHA** (New Name) FOR ALL PURPOSE.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

pnb Oriental United Together for the better
पंजाब नैशनल बैंक — పంజాబ్ నేషనల్ బ్యాంక్

సర్కిల్ SASTRA, సర్కిల్ కార్యాలయం-సికింద్రాబాద్, రెండవ అంతస్థు, మహర్షి హౌస్, రోడ్ నెం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034,
[ఫోన్ నెం. 040-23147032, 23147052] [e-Mail: cs8313@pnb.co.in]

**స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేసిన, బ్యాంక్ యొక్క అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **నిర్మాణాత్మక / భౌతిక/ లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకున్న, దిగువ తెలిపిన స్థిరాస్తి సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్/ బ్యాంక్‌కు బకాయివున్న మొత్తాలను రాబట్టుకొనుటకు ఇందులో దిగువ వివరించిన పట్టికలో తెలిపిన తేదీన **''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ''** పద్ధతిన విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానాను సంబంధిత ఆస్తులకు ఎదురుగా దిగువ పట్టికలో తెలుపబడినవి.

**సెక్యూర్డ్ ఆస్తుల షెడ్యూలు**

| క్ర. నం. | శాఖ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/హామీదారుల పేరు & చిరునామా | తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరణ/ యజమాని పేరు (ఆస్తుల తనఖాదారులు) | A) SARFESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేదీ. B) బకాయి మొత్తం. C) SARFESI చట్టం 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనత తేదీ. D) స్వాధీనత స్వభావం లాంఛనప్రాయ/భౌతిక /నిర్మాణాత్మక | A) రిజర్వు ధర B) బయానా C) బిడ్ పెంపుదల మొత్తం | ఇ-వేలం తేదీ/ సమయం | సెక్యూర్డ్ క్రెడిటార్లకు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | ఖమ్మం శాఖ (211220) M/s. శివసాయి జయలక్ష్మి ట్రైర్స్, యజమాని: శ్రీ మద్దలి రామారావు, నం.2/171/1, పోలీస్ స్టేషన్ ఎదురుగా, కుసుమంచి, ఖమ్మం-507159. | ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం రెవెన్యూ S.No. 120/1, 120//1 మరియు 120/2లో, పెద్దతాండ గ్రామ పంచాయితీ, ఏదులాపురం రెవెన్యూ గ్రామం వద్దగల **శ్రీ రాఘవేంద్రనగర్**లో బిల్టప్ ఏరియా 920.40 చ.అ. మరియు RCC టాయిలెట్స్ బిల్టప్ ఏరియా 26.67 చ.అ.తో సహా సైట్ విస్తీర్ణం 200.00 చ.గజాలు ప్లాట్ నం. 15పై నం. 10-50/15 కలిగిన ఇల్లు మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** బాలయ్య ఇల్లు, ప్లాట్ నం.26, **పశ్చిమం:** 30'.00 వెడల్పు రోడ్, **ఉత్తరం:** ప్లాట్ నం.16 ఇల్లు, **దక్షిణం:** ప్లాట్ నం.14 **ఆస్తి యజమాని: శ్రీ మద్దలి రామారావు తండ్రి శ్రీ సుబ్బారావు** | A) 16-08-2021 B) రూ. 18,61,579.45 + 10-05-2021 నుండి దానిపై తదుపరి వడ్డీ , అపరాధ వడ్డీ + చార్జీలు మొ॥వి C) 08-03-2022 D)08-03-2022న సెక్యూరిటీ లాంఛనప్రాయ స్వాధీనం | A) రూ. 46,60,000/-* B) రూ. 4,66,000/- C) రూ. 50,000/- *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును | 01-12-2023 ఉ. 11.00 గం. నుండి సా. 4.00 గం.వరకు *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును | అధీకృత అధికారి అటువంటి సమాచారం కలిగి వుండలేదు. బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తమ స్వంత విచారణలు జరుపుకోగలరని సూచించడమైనది. |
| 2 | ఖమ్మం (SOI ID: 135910) M/s. శ్రీ వెంకటసాయి ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ కేతినేని వేణు గ్యారంటార్: శ్రీమతి కేతినేని కళ్యాణి | ఆస్తి-1: ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్, తనగంపాడు రెవెన్యూ గ్రామం, సర్వే నం. 201/A వద్ద గల 231.93 చదరపు గజాల విస్తీర్ణం, ఇంటి నం. 1-145 వద్ద గల నివాస ఇల్లు మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: దేవాలయం, దక్షిణం: దేవరశెట్టి కృష్ణమూర్తి ఇల్లు అనగా ఇంటి నం. 1-134, తూర్పు: శ్రీ బట్టు సంగయ్య ఇల్లు అనగా ఇంటి నం. 1-127, పడమర: రోడ్/మార్గం. ఆస్తి శ్రీమతి కేతినేని కళ్యాణి భర్త కేతినేని వేణు పేరున కలదు | A) 20-05-2023 B) 17-05-2023 నాటికి రూ. 51,14,058.10 పై. + దానిపై భవిష్యత్ వడ్డీ + చార్జీలు మొ॥వి C) 07-08-2023 D) లాంఛనప్రాయ | A. రూ. 15,19,000/- లక్షలు B. రూ. 1,51,900/- లక్షలు C. రూ. 25,000/- *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును | 19-12-2023 ఉ. 11.00 గం. నుండి సా. 4.00 గం.వరకు *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును | సదరు ప్లాటుకు సంబంధించి అధీకృత అధికారి అటువంటి సమాచారం కలిగి వుండలేదు. బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తమ స్వంత విచారణలు జరుపుకోగలరని సూచించడమైనది. |
| | | ఆస్తి-2: ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్, పోలెపల్లి గ్రామ పంచాయతీ మరియు రెవెన్యూ గ్రామం, ప్లాట్ నం. 10, సర్వే నం. 207/AA వద్ద గల 446.66 చదరపు గజాలు లేదా 373.46 చదరపు మీటర్ల విస్తీర్ణం ఖాళీ ప్లాట్ మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 11, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఇతరుల ప్లాట్. ఆస్తి శ్రీ కేతినేని వేణు తండ్రి కేతినేని చలమయ్య పేరున కలదు | A) 20-05-2023 B) 17-05-2023 నాటికి రూ. 51,14,058.10 పై + దానిపై భవిష్యత్ వడ్డీ + చార్జీలు మొ॥వి C) 07-08-2023 D) లాంఛనప్రాయ | A. రూ. 60,30,000/- లక్షలు B. రూ. 6,03,000/- లక్షలు C. రూ.50,000/- *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును | 19-12-2023 ఉ. 11.00 గం. నుండి సా. 4.00 గం.వరకు *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును | సదరు ప్లాటుకు సంబంధించి అధీకృత అధికారి అటువంటి సమాచారం కలిగి వుండలేదు. బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తమ స్వంత విచారణలు జరుపుకోగలరని సూచించడమైనది. |

**ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు:**

అమ్మకం సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిర్దేశిత నియమ నిబంధనలకు మరియు దిగువ ఇచ్చిన తదుపరి నిబంధనలకు లోబడి ఉంటుంది.

1. ఆస్తులు **''ఎక్కడ ఎలా వున్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే పద్ధతిన** విక్రయించబడతాయి.
2. పైన ఇందులో షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన సెక్యూర్డ్ అసెట్ల వివరాలు అధీకృత అధికారి ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పు, తప్పుడు నివేదిక లేదా వదిలివేయడానికి సంబంధించి జవాబుదారీ కారు.
3. అమ్మకం 01-12-2023, 08-12-2023 మరియు 19-12-2023న వెబ్‌సైట్ **https://www.mstcecommerce.com** వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా దిగువ సంతకందారుచే నిర్వహించబడును.
4. అమ్మకం సవివర నియమ నిబంధనలకు **www.pnbindia.in, www.mstcecommerce.com** లను చూడండి.

**తేది: 07-11-2023, ప్రదేశం: హైదరాబాద్** — **సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్ 2002లోని రూల్ 8(6), రూల్ 9(1) నిబంధనల క్రింద 15/30 రోజుల అమ్మకం ప్రకటన**